నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
1 మే 2024
పేజీలు 8

## లంగ్‌వ్యాక్స్

ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్, యూనివర్సిటీ కాలేజ్ లండన్ సైంటిస్టులు మార్చి 22న ప్రకటించారు. ఈ వ్యాక్సిన్‌కు 'లంగ్ వ్యాక్స్' అని పేరు పెట్టారు. ఇది ప్రపంచంలో మొదటి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాక్సిన్. ఊపిరితిత్తుల క్యాన్సర్ కణాలను గుర్తించి, తొలగించేలా ఈ వ్యాక్సిన్ పని చేస్తుందని సైంటిస్టులు చెబుతున్నారు. మొదట మూడు వేల డోసుల వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేసి, త్వరలో క్లినికల్ ట్రయల్స్ చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు.

4వ పేజీ తరువాయి

- నాలుగో పిల్లర్ యూపీఎస్సీ ప్రీవియస్ పేపర్స్‌ను సాల్వ్ చేయడం. పరీక్ష దగ్గర పడుతున్నప్పుడు వీటిని ఎక్కువగా చేయాలి. దీనివల్ల యూపీఎస్సీ ఎలాంటి ప్రశ్నలు ఇస్తుంది, అభ్యర్థుల నుంచి ఏం ఆశిస్తుంది అనేది అర్థమవుతుంది. దానికి అనుగుణంగా ప్రిపరేషన్ అనేది కొనసాగించాలి.
- సీ శాట్‌ను కూడా తేలికగా తీసుకోవద్దు.
- ఈ నాలుగు పిల్లర్స్‌తో ప్రిలిమ్స్‌లో విజయం సాధించవచ్చు. నిజానికి ప్రిలిమ్స్‌లో 20-25 ప్రశ్నలు మాత్రమే మనకు వచ్చినవి ఉంటాయి. మిగిలిన ప్రశ్నలు అనేవి మనం గతంలో చదివిన అంశాలతో ముడిపడి ఉండటం వల్ల వాటిని ఎలిమినేషన్ మెథడ్ లేదా కొంచెం ఆలోచన, అవగాహన, నాలెడ్జ్‌తో వాటి జవాబులను గుర్తించాలి.

### ప్రిలిమ్స్+ మెయిన్స్ బుక్స్

- నేను ఎన్‌సీఈఆర్‌టీ 6-12 బుక్స్ చదవాలి. పాలిటీ కోసం లక్ష్మీకాంత్ చదివాను. ఇది అర్థం కాకుంటే ఎన్‌సీఈఆర్‌టీలోకి వెళ్లి ఆయా అంశాలను అర్థం చేసుకోవాలి. జాగ్రఫీ కోసం 11, 12 బుక్స్ చదివాను. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌కు శంకర్ ఐఏఎస్/పీఎంఎస్ ఐఏఎస్ ఏదైనా ఒకటి చదివితే సరిపోతుంది.
- ఎకానమీ కోసం వాజీరాం క్లాస్ నోట్స్ లేదా రమేష్ సింగ్ నోట్స్ అయినా సరిపోతుంది. వీటితోపాటు బడ్జెట్, ఎకనామిక్ సర్వే, బడ్జెట్ ఎట్ ఏ గ్లాన్స్ చదవాలి. హిస్టరీ కోసం స్పెక్ట్రమ్ మోడ్రన్ ఇండియా, యానిసెంట్ మిడీవల్ హిస్టరీ కోసం తమిళనాడు 11వ తరగతి, ఎన్‌సీఈఆర్‌టీ ఇంట్రడక్షన్ టు ఫైన్ ఆర్ట్స్, నిథిన్ సింఘానియాలో సెలెక్టెడ్ చాప్టర్స్‌ను చదివాను.
- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోసం రిషికేష్ రెడ్డి (టాపర్) నోట్స్‌తోపాటు కరెంట్ అఫైర్స్‌లో వచ్చే కొత్త అంశాలను జోడించి చదివాను. కరెంట్ అఫైర్స్ కోసం డైలీ పేపర్స్+ ఏదైనా ప్రామాణిక మ్యాగజైన్స్, నార్త్‌లో వచ్చేది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్స్‌ప్లేన్ పేజీని ఫాలో అయ్యాను.
- సీ శాట్‌లోని ప్రీవియస్ పేపర్లను ఎక్కువగా సాల్వ్ చేయాలి. టెస్ట్ పేపర్లను బేసిక్ ఫార్ములాస్‌ను చూసుకునిపోవాలి. ఇన్‌స్టిట్యూట్ వాళ్ల ఫుల్ పేపర్స్ కూడా చేయాలి. దీన్ని అసలు నిర్లక్ష్యం చేయవద్దు.

### మెయిన్స్ కోసం..

- నా ఆప్షనల్ ఆంత్రోపాలజీ. ఢిల్లీలో కోచింగ్ తీసుకున్నాను. దీనికి కోచింగ్ ఒక్కటే సరిపోదు. ఎప్పటికప్పుడు వాల్యూ ఎడిషన్ చేయాల్సి ఉంటుంది. టాపర్స్ నోట్స్, టెస్ట్ సిరీస్ కూడా ఫాలో అయ్యాను. విష్ణు సార్ ఇంటర్వ్యూ సమయంలో ఆయన లెక్చర్స్ ఉపయోగపడ్డాయి. నన్ను బూస్ట్ చేయడం, ఏదైనా సందేహాలు ఉంటే తీర్చేవాడు. ఇది కూడా బాగా ఉపయోగపడింది.
- సిలబస్‌కి సంబంధించిన ప్రతి అంశంపై కనీసం ఒకటి, రెండు లేదా మూడు పేజీల నోట్స్ క్రిస్పీగా ఉండాలి.
- స్టాండర్డ్ బుక్స్ చదవడంతోపాటు ప్రతి అంశానికి సంబంధించి వాల్యూ ఎడిషన్ తప్పనిసరిగా చేస్తే మంచిది.

### ఇంటర్వ్యూ...

- నన్ను సంజయ్ వర్మ ప్యానెల్ ఇంటర్వ్యూ చేసింది.
- 15 నిమిషాల్లోనే పూర్తయ్యింది. దీంతో కొంత భయపడ్డాను. కానీ ఇంటర్వ్యూలో 185 మార్కులు సాధించాను.
- మొదటి రెండు, మూడు ప్రశ్నలు బౌన్సర్ టైప్ అడిగారు.
- ప్రస్తుతం శిక్షణలో ఉన్న డిఫెన్స్ బడ్జెట్ తదితర అంశాలపై, ఆంత్రోపాలజీపై, పేటీఎం క్రైసిస్, హాబీస్‌పై అడిగారు.

### భవిష్యత్ లక్ష్యం

- నా బేసిక్ మోటో పాలనను ప్రజలకు దగ్గరగా తీసుకెళ్లాలి. ప్రజలకు హయ్యర్ అఫీషియల్స్ కలవడం అనేది చాలా ఈజీగా ఉండాలి. ప్రజలకు మొదటి ప్రియారిటీ ఇవ్వాలనేది నా మొదటి లక్ష్యం.

### సివిల్స్ రాసేవారి కోసం

- ఏదైనా డ్రీమ్ ఉంటే దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలి.
- ఎవరేమన్నా అంతరంగం చెప్పినదాన్ని ఫాలో కావాలి.
- డెడికేషన్, కమిట్‌మెంట్, కన్సిస్టెన్సీ తప్పనిసరిగా ఉండాలి.
- అపజయం వచ్చిందని దాన్ని మధ్యలో వదిలేయవద్దు. ఏ పనిచేసినా డెడికేషన్, స్థిరత్వంతో పనిచేస్తే తప్పక విజయం సాధిస్తారు.

**మంచి, ఉచిత మెటీరియల్ కోసం వెబ్‌సైట్:** https://freeupscmaterials.org

- మెయిన్స్‌కు ప్రాక్టీస్ అనేది చాలా కీలకం. ఇది కూడా టైం బౌండ్‌లో రాస్తేనే ఉపయోగం ఉంటుంది.
- టెస్ట్ సిరీస్ రాసిన తర్వాత వారు ఇచ్చే ఫీడ్ బ్యాక్ చాలా అవసరం. దానిలో చేసిన పొరపాట్లను తర్వాతి టెస్ట్‌లో ఇంప్లిమెంట్ చేయాలి. బలాన్ని పెంచుకోవాలి. బలహీనతలను తప్పనిసరిగా తొలగించుకోవాలి.
- మంచి పీర్ గ్రూప్ ఉంటే ఉపయోగం ఉంటుంది. లేదా ఇప్పటికే సెలెక్ట్ అయిన వారితో టచ్‌లో ఉంటే కూడా అనేక అంశాలు తెలుస్తాయి. అప్‌డేట్ కావడానికి ఇది ఉపయోగపడుతుంది.
- మెయిన్స్‌లో అడిగే ప్రశ్నలో ఒక్కో దానిలో రెండు, మూడు అంశాలు ఉంటాయి. వీటన్నింటిని జవాబులో తప్పక అడ్రస్ చేయాలి.

# సివిల్ జడ్జి పోస్టులు

**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పరిధిలో సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 150
- **పోస్టులు:** సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)
- వీటిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 31, బదిలీ ద్వారా 15, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (ఫ్యూచర్/యాంటిసిపేటెడ్)- 2024, 2025 సంవత్సరానికి 90, బదిలీ ద్వారా (ఫ్యూచర్/యాంటిసిపేటెడ్)- 14 ఖాళీలు ఉన్నాయి.
- **జీతభత్యాలు:** రూ.77,840-1,36,520/-
- **అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి లా డిగ్రీ, మూడేండ్ల పాటు అడ్వకేట్/ప్లీడర్‌గా ప్రాక్టీస్ చేసి ఉండాలి. తెలంగాణ జ్యుడిషియల్ నియమ నిబంధనల ప్రకారం నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండాలి.
- **వయస్సు:** 23-35 ఏండ్ల మధ్య ఉండాలి.
- **నోట్:** ఆయా కేటగిరీల వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (స్క్రీనింగ్ టెస్ట్), రాతపరీక్ష, వైవా-వాయిస్ టెస్ట్ తదితరాల ద్వారా

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 17
- **కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ తేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** https://tshc.gov.in

# యూజీసీ నెట్- 2024

**యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్-నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)- 2024 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది.**

- **పరీక్ష పేరు:** యూజీసీ నెట్- 2024
- ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)/అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు అర్హులు.
- **సబ్జెక్టులు:** మొత్తం 83 సబ్జెక్టులు (ఆంత్రోపాలజీ, కంప్యూటర్ సైన్స్, జాగ్రఫీ, ఎకనామిక్స్, లా, హిస్టరీ, లింగ్విస్టిక్స్ తదితరాలు)
- **అర్హతలు:** కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **నోట్:** ఓబీసీ (ఎన్‌సీఎల్), ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, థర్డ్ జెండర్ కేటగిరీ అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైతే సరిపోతుంది.
- 2024, జూన్ 1 నాటికి 30 ఏండ్లు మించరాదు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు గరిష్ఠ వయోపరిమితి లేదు.

**పరీక్ష విధానం**

- పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి
- ఆబ్జెక్టివ్, మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నలు ఇస్తారు
- పేపర్-1లో 50 ప్రశ్నలు, పేపర్-2లో 100 ప్రశ్నలు ఇస్తారు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్, జనగామ, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్

**ముఖ్యతేదీలు**


**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మే 10
**పరీక్ష తేదీ:** జూన్ 16
**వెబ్‌సైట్:** https://ugcnet.nta.ac.in

# Scholarships

**Scholarship Name :** **Sydney Scholars India Scholarship Program 2024**
**Description**: Sydney Scholars India Scholarship Program 2024 is an opportunity offered by the University of Sydney to Indian students who want to pursue their undergraduate or postgraduate studies in Sydney.
**Eligibility:** Open to Indian citizens who are classified as international students under the definition outlined in the Higher Education Support Act 2003. Applicants must have applied to an undergraduate or postgraduate coursework program at the University of Sydney, but their studies must not have commenced yet.
**Prizes & Rewards:** Up to $40,000 annually
**Last Date to Apply:** 02-06-2024
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/SSIS4




**Scholarship Name :** **Aspire Leaders Program 2024**
**Description**: The global Aspire Leaders Program is a fully funded 14-week online leadership program offered by the Aspire Institute. It has been designed to help students unlock their potential and become well-rounded professionals.
**Eligibility:** This program is open for students within the age group of 18-29 years. The annual household income of the applicants should be less than ₹8,00,000. Only first-generation learners are eligible to apply for the program. Participants who have enrolled in or completed an undergraduate program in the last three years can apply. Applicants must have an intermediate level of proficiency in English.
**Prizes & Rewards:** Free access to training modules, live sessions by Havard faculty, and much more
**Last Date to Apply:** 03-07-2024
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/ALPS1




**Scholarship Name :** **The Cadence Scholarship Program 2024-25**
**Description**: Cadence Design Systems Private Limited & Concern India Foundation invites applications from students pursuing undergraduate or postgraduate courses in the Delhi NCR, Bangalore, Pune, or Ahmedabad regions to continue their education.
**Eligibility:** Open to applicants residing and studying in Delhi NCR, Bangalore, Pune, or Ahmedabad (Indian nationals only) pursuing undergraduate and postgraduate courses.
**Prizes & Rewards:** Financial support for key educational expenses
**Last Date to Apply:** 30-05-2024
**Application mode:** Online applications only
**Short Url:** www.b4s.in/namasthe/TCSP4